www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 2 జనవరి 2026
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ముమ్మిడివరం విద్యుత్ సబ్ స్టేషన్ 11 కెవి ఫీడర్ పరిధిలో మరమ్మతులు, కొత్త పోల్స్ / లైన్లు ఏర్పాటు నిమిత్తం శుక్రవారం ఉదయం 8.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు అమలాపురం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.రాంబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలో ఆర్డిఎస్ఎస్ పనుల నిమిత్తం 11 కెవి ఫీడర్ పరిధిలో రెండు ఫీడర్లు, కొత్త పోల్స్/ లైన్ ఏర్పాటుచేసే పనుల నిమిత్తం ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ముమ్మిడివరం, కొత్తలంక, కర్రివానిరేవు, గాడిలంక, అన్నంపల్లి, చింతపల్లి లంక, చిన్నకొత్తలంక, గేదెల్లంక, కోమానపల్లి, వరగ్గలంక, వడ్డిగూడెం, గోదశివారిపాలెం తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని ఆయన తెలిపారు.

అధనపు కిక్కు

- మద్యం అమ్మకాల్లో దోపిడీ
- ఎంఆర్పికి మించి అమ్మకాలు
- బాటిల్పై రూ.10 పెంచి విక్రయాలు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

జిల్లాలో మద్యం వ్యాపారులు అదను చూసి మందుబాబులపై అదనపు బాదుడు వేస్తున్నారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు, ఆ తర్వాత ప్రత్యేక కౌంటర్లను షాపు వెనుక భాగంలో ఏర్పాటు చేసి 24 గంటలూ అమ్మకాలు సాగిస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారో మరో వైపు ఎంఆర్పి ధరలను మించి విక్రయాలు జరుపుతున్నారు. ప్రత్యేక సందర్భాల్లో బాటిల్పై రూ.10 పెంచి అదనంగా దోచేస్తున్నా అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు. డిసెంబర్ 31, నూతన సంవత్సరంలో జనవరి 1న ప్రభుత్వం మద్యం షాపులను రాత్రి 12 గంటల వరకూ అమ్మకాలు జరుపుకోవాలని అనుమతి ఇచ్చింది. దీంతో జిల్లాలోని పలు మద్యం దుకాణాలు తెల్లార్లు అమ్మకాలు సాగించారు. అంతేకాక పలు చోట్ల బాటిల్పై అదనంగా వసూలు చేయడం గమనార్హం.

కాకినాడ జిల్లాలో 155 ప్రైవేటు మద్యం దుకాణాలు, 20 బార్లు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 169 షాపులు, 10 బార్లు, తూర్పు గోదావరి జిల్లాలో 154 దుకాణాలు, 19 బార్లు ఉన్నాయి. మండలానికి ఒకటి చొప్పున వీసి కులాలకు ప్రత్యేకంగా కేటాయించిన షాపులు కూడా అందుబాటులోకి వచ్చాయి. ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న మద్యం షాపుల్లో ఇటీవల అమ్మకాలు జోరందుకున్నాయి. ఒక్కో జిల్లాలో రోజుకి 7 నుంచి 10 వేల ఎంఎల్ కేసులు, ప్రస్తుతం చలికాలం కావడంతో 3,500 నుంచి 5 వేల వరకూ బీరు కేసులు అమ్ముడవుతుండగా రూ.6 నుండి రూ.7 కోట్ల మద్యం వ్యాపారం జరుగుతోంది. ఇలా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రూ 18 నుంచి రూ.20 కోట్ల వరకు రోజువారీ వ్యాపారం సాగుతోంది.

భారీగానే అమ్మకాలు

డిసెంబరు 31, జనవరి 1 తేదీలలో మద్యం అమ్మకాలు భారీగానే జరిగాయి. ఈ రెండు రోజుల అమ్మకాల కోసం రెండు రోజుల ముందు నుంచే షాపుల యజమానులు ఇండెంట్ పెట్టుకున్నారు. కాకినాడ జిల్లాలో ఈ నెల 29న సుమారు రూ.7 కోట్ల విలువైన 8,600 ఐఎంఎల్ కేసులు, 3,400 బీరు కేసులు, 30న సుమారు రూ.6.91 కోట్ల విలువైన 8,200 ఐఎంఎల్ కేసులు, 3,800 బీరు కేసులు, 31న సుమారు రూ.6.42 కోట్ల విలువైన 8 వేల ఐఎంఎల్ కేసులు, 3,600 బీరు కేసులు ఇండెంట్ పెట్టి అమ్మకాలు జరిపారు. డిసెంబరు 31, జనవరి 1 తేదీలలో అమ్మకాల కోసం మద్యం షాపుల యజమానులు భారీగా ఇండెంట్ పెట్టారు. సాధారణ రోజుల్లో జిల్లా సరాసరి రూ.5 కోట్లు మాత్రమే వ్యాపారం జరుగుతుండగా ప్రత్యేక రోజుల్లో దాదాపు మరో రూ.2 కోట్లు వరకూ అదనపు వ్యాపారం జరుగుతోంది.

గతేడాది కన్నా ఎక్కువ

కాకినాడ జిల్లాలో గతేడాది డిసెంబర్ నెలలో సుమారు రూ.102 కోట్ల మద్యం వ్యాపారం జరగగా ఈ సంవత్సరం డిసెంబరు నెలలో రూ.113 కోట్ల అమ్మకాలు జరిగాయి. గతం కంటే ఈసారి రూ.11 కోట్లు అదనంగానే మందుబాబులు మద్యాన్ని తాగేశారు. దీంతో మద్యం వ్యాపారులకు భారీగానే లాభాలు ఆర్జించారు.

అదనపు బాదుడుపై పట్టించుకునే వారేరీ..

పలు మద్యం షాపుల యజమానులు కొన్ని బ్రాండ్లను ఎంఆర్పి ధరలను మించి మద్యం అమ్మకాలు సాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తని వంటి నియోజకవర్గాల్లో వ్యాపారులు సిండికేట్గా ఏర్పడి నిబంధనలకు విరుద్ధంగా ఒక్కో బాటిల్పై రూ.10 అదనంగా అమ్ముతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక నిత్యం రాత్రి సమయాల్లో జిల్లాలో ఉన్న అన్ని మద్యం దుకాణాల వద్ద వెనక వైపు నుంచి కౌంటర్లను ఏర్పాటు చేసి ఒక్కో బాటిల్పై రూ.10 నుంచి రూ.30 వరకు అదనంగా వసూలు చేసి అమ్మకాలు జరుపుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు అదనపు బాదుడుపై పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా స్పందించి అదనపు బాదుడుపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



ప్రజాశక్తి 2026 క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్

ప్రజా సమస్యలపై పోరాడే పత్రిక ప్రజాశక్తి

క్యాలెండర్ ఆవిష్కరణ లో మంత్రి సుభాష్

ప్రజాశక్తి - రామచంద్రపురం

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే పత్రిక 'ప్రజాశక్తి' అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వ్యాఖ్యానించారు. ప్రజాశక్తి దినపత్రిక 2026 సంవత్సర క్యాలెండర్ మంత్రి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్యాలెండర్ కాపీలను ఆయన టిడిపి, జనసేన పార్టీ కార్యకర్తలకు అందజేశారు. అనంతరం మంత్రి సుభాష్ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలను ప్రభుత్వానికి వివరిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న 'ప్రజాశక్తి'పై ప్రశంసలు కురిపించారు. మున్ముందు మరిన్ని మంచి వార్తలతో ప్రజా సమస్యలను నివేదించాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తండ్రి సత్యం ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యం, జనసేన పార్టీ నాయకులు కంచుమర్తి బాబురావు, పాత్రికేయులు సిహెచ్.దేవానందం, ఐఅండ్పి ఆర్.రమేష్, ఉమ్మడి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరణ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

జిల్లా నుండి మండపేట విడిపోయినప్పటికీ రైతులు ఆందోళన పడవద్దని రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరణ చేస్తామని జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ భరోసా ఇచ్చింది. ఈ మేరకు గురువారం గొల్లవిల్లి నిమ్మకాయల చినరాజప్ప కళ్యాణ మండపంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జిల్లా అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. మండపేట మిల్లులు లేక పోయినప్పటికీ రైతులు అధైర్య పడవద్దన్నారు. తమకు సామర్థ్యం ఉందని ప్రభుత్వానికి పౌరసరఫరాల శాఖకు పూర్తి మద్దతుగా నిలిచి రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం సేకరిస్తామని భరోసా ఇచ్చారు. సమావేశంలో అసోసియేషన్ కార్యదర్శి పిప్పళ్ళ రాము, ఉపాధ్యక్షులు చుండ్రు శ్రీనివాస్, దివ్వి శ్రీనివాస్, కోశాధికారి చంద్రశేఖర్ రెడ్డి, రాజోలు అధ్యక్షులు కల్వకొలను శ్రీను జిల్లాలోని 87 మంది రైస్ మిల్లర్స్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

స్వామి వారిని దర్శించుకుంటున్న యాత్రికులు

వాడపల్లికి పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి గురువారం నూతన సంవత్సరం జనవరి 1న తేదీ సెలవు దినం కావడంతో యాత్రికులు పోటెత్తారు. యాత్రికులకు స్వామివారి దర్శనం అనంతరం ప్రసాద వితరణతో పాటు భారీ స్థాయిలో అన్నదానం నిర్వహించారు. సినీ నటుడు సంతోష్ శోభన్ వారి కుటుంబ సభ్యులతో స్వామివారిని దర్శించుకున్నారు..

అన్నదానానికి రూ.1.20 లక్షల విరాళం

వాడపల్లి వెంకన్న ఆలయానికి వచ్చే యాత్రికులకు అన్నదాన నిర్వహించేందుకు గురువారం మహారాష్ట్ర, రాయఘడ్ జిల్లా, నావి ముంబై చెందిన వాడపల్లి రామప్రసాద్, సుజాత ప్రసాద్ దంపతులు వారి కుటుంబ సభ్యులు రూ.1 లక్ష 20,116 ఆలయ డిసి నల్లం సూర్య చక్రధరావుకు అందజేశారు. వీరికి స్వామివారి దర్శనానంతరం తీర్థ ప్రసాదాలతో పాటు స్వామి వారి చిత్రపటం ఆలయ అధికారులు అందజేశారు.

కార్టూ'నిజం'

ఘనంగా న్యూ ఇయర్ సంబరాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వీట్లు, పళ్ళ, పూల దుకాణాలు కిట కిటలాడాయి. వివిధ పార్టీలప్రజాప్రతినిధులు, నాయ కుల గృహాల వద్ద సందడి నెలకొంది. పలువురు దుస్తు లు, పండ్లు పంపిణీచేశారు. అధికారులను నాయ కులు కలుసుకుని న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.

అమలాపురం: కలెక్టర్ ఆర్.మహేష్కుమార్ను సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ మరింత చురుకైన పాత్ర పోషించాలని, జిల్లాలో ప్రజా సమస్యలు పరిష్కారం కోసం మరింత చొరవ చూపాలని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో సిఐటియ జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసీ రావు, గోగి మురళి, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కె.శంకర్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు జి. దైవకృప, అంగన్వాడీ జిల్లా కోశాధికారి పి.అమూల్య తదితరులు ఉన్నారు. అలాగే జిల్లా రెవెన్యూ అధికారి మాధవిని, కలెక్టరేట్ ఎఒ విశ్వేశ్వరరావు, అమలాపురం డిఎస్పి టిఎస్ఆర్కె.ప్రసాదరావు, టౌన్ సిఐ వీరబాబు, ముమ్మిడివరం సిఐ ఎం.మోహన్కుమార్ తదితర జిల్లా ఉన్నతాధికారులను ప్రజాసంఘాలనాయకులు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టరేట్ నందు కలెక్టర్ ఆర్.మహేష్కుమార్ను ఎస్పి రాహుల్ మీనా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధికారులు, ప్రభుత్వ సిబ్బంది, ప్రజలు కలెక్టర్ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ కొత్త సంవత్సరం మీకు ఆరోగ్యం, ఆనందం, విజయాలతో నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. జిల్లా ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న జిల్లా పరిపాలనా శాఖ, అనుబంధ శాఖలు సిబ్బందికి హృదయ పూర్వక నూతన శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాది జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు, అత్యవసరసేవల అమలు, విపత్తు నిర్వహణ వంటి విభాగాల్లో అధికారులు, ఉద్యోగులు చూపిన కృషి ప్రశంసనీయమన్నారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలందించడం పరిపాలనా వ్యవస్థ ప్రధాన లక్ష్యమన్నారు. కొత్త సంవత్సరంలో మరింత బాధ్యతతో, నిబద్ధతతో, సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధిని చేయాలని తెలిపారు. అలాగే ప్రజల అవసరాలకు ప్రాధాన్యం ఇచ్చి, శాంతి భద్రతల పరిరక్షణలో సంక్షేమ పథకాల చేరువలో, సమగ్ర జిల్లా అభివృద్ధిలో అందరూ కలిసికట్టుగా పనిచేయాల న్నారు. జిల్లా ప్రజలందరికీ ఆరోగ్యం, సమృద్ధి, శాంతితో నిండి ఉండే నూతన సంవత్సరం కావాలని ఆకాంక్షించారు.కలెక్టర్ స్ఫూర్తి దాయక నాయకత్వం కింద జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు మరింత వేగంగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నామని సిబ్బంది అన్నారు. అందరి తరపున కొత్త సంవత్సరం మరింత ఉత్సాహభరితంగా, ఫలప్రదంగా ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు. **కొత్తపేట:** నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ఆకాంక్ష వ్యక్తం చేశారు. 2026 నూతన సంవత్సరం సందర్భంగా వాడపాలెంలోని ఎంఎల్ఎ కార్యాలయంలో రాజకీయ ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, సామాన్యులు తరలివచ్చి ఎంఎల్ఎ బండారు సత్యానందరావును కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ సంతోషాన్ని అందించాలని అన్నారు. ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం అందిస్తూ సాగిస్తున్న పాలనకు ప్రజలంతా మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం అభివృద్ధి బాటలో ప్రయాణించాలని, కొత్తపేట నియోజకవర్గం అభివృద్ధి చెందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. వాడపాలెంలో కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ఛార్జి బండారు శ్రీనివాస్రావును అధికారులు, పోలీసులు తదితరులు కలిసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. **ఉప్పలగుప్తం:** మండలంలోని ఆయా గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చల్లపల్లిలో ఎంపిపి దంగేటి వీర అచ్యుత జానకి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంగేటి రాంబాబులను వారి స్వగృహంలో ఎంపి డిఒ డి.కృష్ణ, డిప్యూటీ ఎంపిడిఒలు ఎస్.రాజ్కుమార్, డి.కాంతారావు, ఉపాధి ఎపిఒ ఎం.వీరబాబు, కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, సర్పంచ్లు, ఎంపిటిసిలు కలిసి సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎస్.యానంలో జెడ్పిటిసి గెడ్డం సంపదరావును ఆయన స్వగృహంలో కూడా వారు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. **ముమ్మిడివరం:** విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేస్తూ శాంతి భద్రతలకు కృషి చేస్తున్న నియోజకవర్గ స్థాయి అధికారులకు, ప్రజాసంఘాల నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక సిఐ నందు నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా సిఐ ఎం.మోహన్కుమార్ను సిపిఎం జిల్లా అధ్యక్షుడు కారెం వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గాప్రసాద్, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసీరావుకలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు చేస్తున్న కృషిని అభినందించి ప్రశంసపత్రాన్ని బహూకరించారు. అధికారుల సేవలను ప్రశంసించారు. నూతన సంవత్సరంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేశామని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని మురమళ్ళ ఎంఎల్ఎ క్యాంప్ కార్యాలయంలోనూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంఎల్ఎ సుబ్బరాజుకు శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు. అభిమానులు, అధికారులు, పార్టీ శ్రేణుల సమక్షంలో ఎంఎల్ఎ సుబ్బరాజు కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలను రూపొందిం చామన్నారు. అనంతరం అధికారులు, అభిమానులు, పార్టీ శ్రేణులు ఎంఎల్ఎ సుబ్బరాజును గజమాల తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు. **ఆలమూరు**: మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, మురళీకృష్ణ సంస్థల అధినేత, నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వంటిపల్లి పాపారావు గురువారం వికలాంగులకు పళ్ళు, స్వీట్స్ పంపిణీ చేశారు. అలాగే ఆయనకు వారంతా నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాటు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో అందరూ బాగుండాలని ఆకాంక్షించారు. మీకు ఏ అవసరం వచ్చిన తనకు సంప్రదించవచ్చునని అన్నారు. అలాగే గ్రామ దేవత రావులమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణం కోసం ప్రత్యేక దీక్ష చేపట్టి పనులు పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దాతలు ఎవరైనా ఉంటే తమ సహకారం అందించి ఈ నిర్మాణంలో పాలు పంచుకోవాలని ఆయన కోరారు. మండల కేంద్రంలో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కప్పల సునీల్కుమార్ నివాసంలో గురువారం వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కుటుంబ సభ్యులతో కలసి ఈ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయన ప్రతీ ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు సునీల్ మాట్లాడుతూ పేదవారికి, ఆపన్నులకు అండగా నిలవడమే నూతన సంవత్సర స్ఫూర్తని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్టిసి సభ్యులు రామానుజుల శేషగిరిరావు, వృద్ధులు పాల్గొన్నారు.

కలెక్టర్ మహేష్కుమార్కు శుభాకాంక్షలు చెబుతున్న ప్రజాసంఘాల నేతలు

కేక్ కట్ చేస్తున్న కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు

ముమ్మిడివరం ఎంఎల్ఎ సుబ్బరాజుకు శుభాకాంక్షలు చెబుతున్న పోలీసులు

ఆలమూరులో వృద్ధులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎపిపి సునీల్కుమార్

చల్లపల్లిలో ఎంపిపి జానకి, రాంబాబులకు ఎంపిడిఒ తదితరుల శుభాకాంక్షలు

ముమ్మిడివరం సిఐకి శుభాకాంక్షలు చెబుతున్న ప్రజాసంఘాల నాయకులు

కొత్తపేట జనసేన నియోజకవర్గ ఇన్ఛార్జి శ్రీనివాస్రావును కలిసిన అధికారులు

విజేతలను అభినందిస్తున్న డైరెక్టర్ ముల్లారావు

కూచిపూడిలో 'సిద్ధార్థ' విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి - ఆలమూరు

హైదరాబాదులో గచ్చిబౌలి స్టేడియం గత నెల 27న భారత్ ఆర్ట్ అకాడమీ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ వారు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ రిజిస్ట్రేషన్కోసం కూచిపూడి కళావైభవం-2 నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని శ్రీసిద్ధార్థ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని పాఠశాల డైరెక్టర్ కె.ముల్లారావు తెలిపారు. విద్యార్థినిలు సిహెచ్.ప్రణీత, కె.శరణ్య, ఐ.చైత్రిక, టీ.మణిశ్రీ, ఎస్ఎల్.మీనాక్షి, ఎ.జోషిని గాయత్రి ప్రతిభ కనబరిచి ప్రశంసాపత్రాలు, మెడల్స్ సాధించారన్నారు. ఈ మేరకు గురువారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో భాగంగా ఈ విద్యార్థినులను ముల్లారావు అభినందించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా విశేష ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు విద్యార్థినులు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ గుణశేఖర్, జెస్సి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ముమ్మిడివరంలో కోరేగావ్ విజయోత్సవ వేడుక

భీమా కోరేగావ్ పోరాటం స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

హక్కుల సాధనకు, పోరాటాలకు భీమా కోరేగావ్ విజయం స్ఫూర్తిదాయకమని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకులు అన్నారు. నగర పంచాయతీ పరిధిలో స్థానిక బుద్ధ పార్క్ ఆవరణలో ఆర్పిఐ జిల్లా కన్వీనర్ చీకురుమిల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం భీమా కోరేగావ్ 208వ విజయోత్సవ వేడుకలు జరిగాయి. తొలుత అంబేద్కర్ విగ్రహానికి ఆర్పిఐ నాయకులు పెనుమాల సుధీర్, ధోనిపాటి అంజనేయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వడ్డి నాగేశ్వరరావు, కాశి వెంకటాచార్య, సింహాద్రి వర్మ, మట్టా శ్రీనివాసరావు, పందిరి శ్రీనివాస్, జనిపల్లి సత్యనారాయణ, బాలకృష్ణ, కుంచే చినబాబు, యడ్ల చిట్టిబాబు, వాకపల్లి వెంకట రత్నం,తిరుకోటి సురేష్, పాము అర్జున్,గిడ్డి ప్రసాద్, పంతగడి నరసింహమూర్తి, శరత్ తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - గోపాలపురం

కోడిపందేలపై పోలీసులు గురువారం దాడి చేశారు. ఈ దాడిలో ఏడుగురు వ్యక్తులను అదుపులో తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పి.మనోహర్ వెల్లడించారు. మండలంలోని హుకుంపేట గ్రామంలో కోడిపందేలు నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో ట్రైనీ ఎస్‌ఐ పి.శివగణేష్‌తో కలిసి దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో హుకుంపేట, పోలవరం మండలం ఎల్ఎన్‌డి పేటకు చెందిన ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ. 4500 నగదు, 2 కోడి పుంజులు, 2 కోడి కత్తులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్టేషన్ పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలు, జూదాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఎస్‌ఐ హెచ్చరించారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సిఐ టి.గణేష్

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ప్రజాశక్తి ముద్రించిన 2026 క్యాలెండర్‌ను ధవలేశ్వరం సిఐ టి.గణేష్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో ప్రజాశక్తి పత్రిక అగ్రభాగాన నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి విలేకరి జి.దినేష్‌కుమార్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి కందుల దుర్గేష్

బిటికె డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పెరవలి

మండల బహుజన టీచర్స్ అసోసియేషన్ (బిటిఎ) టీచర్స్ డైరీని గురువారం మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బహుజన్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న రవికుమార్, కానూరు హైస్కూల్ హెచ్‌ఎం నేతల విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు

క్రీడల్లో గెలుపొందిన విజేతలు

క్రీడల్లో ఉన్నతంగా రాణించాలి

ప్రజాశక్తి - మండపేట

క్రీడల్లో యువత, విద్యార్థులు ఉన్నతంగా రాణించాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూకదుర్గారాణి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మేరా యువ భారత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ప్రిన్సిపల్ డాక్టర్ టికెవి.శ్రీనువాసు ప్రారంభించారు. ఈ పోటీల్లో వాలీబాల్ మెన్స్ విభాగంలో రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విన్నర్‌గానూ, మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల రన్నర్‌గా నిలిచింది. కబడ్డీ ఉమెన్స్ విభాగంలో మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విన్నర్‌గా నిలిచింది. రన్నింగ్ ఉమెన్స్ విభాగంలో కొత్తపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని పి.వీణ మొదటి స్థానంలో నిలవగా, మండల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని జి.పవిత్రరాణి, కె.శ్రీలక్ష్మీ ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. రన్నింగ్ బాయ్స్ విభాగంలో రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి కె.ప్రసాద్ మొదటి స్థానాన్ని, కొత్తపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి ఎస్.జైపాల్ ద్వితీయ స్థానంలో నిలిచాడు. షార్ట్ పుట్ ఉమెన్ విభాగంలో మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని జి.అనూష మొదటి స్థానంలో నిలవగా, కె.నవ్య, జి.పద్మ ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. షార్ట్ పుట్ మెన్స్ విభాగంలో కొత్తపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎస్.జయ్‌పాల్, సిహెచ్.పృథ్వీరాజ్ మొదటి, రెండు స్థానాల్లో నిలువుగా తృతీయ స్థానంలో మండపే ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి పి.రవి నిలిచాడు. అనంతరం బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎ.ఆనందరావు అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర చైల్డ్ లేబర్ కార్పోరేషన్ ఛైర్మన్ వేటుకూరి సూర్యనారాయణరాజుతో కలిసి మున్సిపల్ ఛైర్‌పర్సన్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వ్యాయామ అధ్యాపకులు సిహెచ్.చంద్రశేఖర్, అరుణకిషోర్, కనకరాజు, యువరాజులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువ భారత్ వాలంటీర్లు కె.ఈశ్వర్‌గౌడ్, సరోజినీ, కళాశాల అధ్యాపకులు, అధ్యపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేడు పట్టాదారు

పాస్ పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి - నల్లజర్ల

మండలంలోని సంజీవపురం రెవెన్యూ పరిధిలో రీ సర్వే పూర్తయిందని, కావున ఆ రెవెన్యూ పరిధిలోని రైతులకు రాజముద్రతో కూడిన పాస్‌పుస్తకాలను శుక్రవారం పంపిణీ చేయనున్నట్లు తహశీల్దార్ పి.కృష్ణారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు అనంతపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద జరిగే గ్రామ సభలో రైతులకు పాస్‌పుస్తకాలను అందజేస్తామని తెలిపారు.

ఫిబ్రవరి 28లోగా లైఫ్ సర్టిఫికెట్లు ఇవ్వాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

నేటి నుంచి ఫిబ్రవరి 28లోగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్లను తప్పనిసరిగా ఇవ్వాలని డిటిఒ ఎన్.సత్యనారాయణ సూచించారు. గురువారం స్థానిక జిల్లా ఖజానా కార్యాలయంలో లైఫ్ సర్టిఫికెట్ ధృవీకరణ ప్రక్రియను ఆయన అధికారింగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే లైఫ్ సర్టిఫికెట్ సమర్పించిన వారు కడూఆ జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28లోపు మరోసారి తప్పనిసరిగా సమర్పించాలని అన్నారు. ఎవరికైన బయోమెట్రిక సమస్యలు, ఆరోగ్య కారణాలు లేదా మంచానికే పరిమితమైన పరిస్థితుల్లో ఉన్న పెన్షనర్లు తమ వివరాలను ముందుగా సంబంధిత ఉప ఖజానా కార్యాలయానికి తెలియజేస్తే ఖజానా సిబ్బంది స్వయంగా వారి నివాసానికి వెళ్లి లైఫ్ సర్టిఫికెట్ ధృవీకరణ చేపడతారని తెలిపారు. ధృవీకరణ కొరకు కార్యాలయానికి వచ్చే పెన్షనర్ల పట్ల సిబ్బంది తగిన గౌరవ మర్యాదలతో నడుచుకోవాలని ఆదేశించారు. నిర్ణీత గడువులో లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించి పెన్షన్ చెల్లింపులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు.

జగనన్న లేఔట్లలో అవినీతిపై విచారించాలి

ప్రజాశక్తి- తాళ్లరేవు

విలేకరులతో మాట్లాడుతున్న భద్రరావు

గత ప్రభుత్వ హయాంలో పేదలకు ఇళ్ల స్థలాల కోసం జగనన్న కాలనీలకు సేకరించిన భూముల్లో అవినీతిపై విచారణ చేసి దోషులను శిక్షించాలని సామాజిక కార్యకర్త పివి.భద్రరావు డిమాండ్ చేశారు. గురువారం తాళ్లరేవులో ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలో వేసిన లేఔట్లకు సేకరించిన భూముల కొనుగోలులో అప్పటి ఎంఎల్ఎ, ఆయన అనుచరులు తీవ్ర అవినీతికి పాల్పడ్డారని అన్నారు. రైతులకు తక్కువ ధర చెల్లించి ప్రభుత్వానికి ఎక్కువ ధరకు అమ్ముకున్నారన్నారు. ఆ స్థలాలు అభివృద్ధి చేయడంలోను చేతివాటం ప్రదర్శించారన్నారు. లబ్ధిదారులకు ఎటువంటి సౌకర్యాలూ కల్పించ లేదని అన్నారు. ప్రభుత్వ రికార్డుల్లో నమోదైన పనులకు అక్కడ జరిగిన పనులకు పొంతనలేదని అన్నారు. భూముల ఎంపికలోనూ అభివృద్ధి చేయడంలోనూ ఎటువంటి నిబంధనలు పాటించకుండా వ్యక్తిగత ప్రయోజనాలను ఆశించి అధికారులను పక్కదోవ పట్టించారని ఆరోపించారు. జరిగిన అవినీతిపై ప్రభుత్వం, సంబంధిత అధికారులు విచారణ చేసి రైతాంగానికి, లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి కందుల దుర్గేష్

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి - పెద్దాపురం

బాల్య వివాహాలు జరపడం చట్టరీత్యా నేరమని న్యాయవాది కెఎంఎల్.గణేష్ అన్నారు. గురువారం స్థానిక ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన బాల్య వివాహ రహిత సమాజ నిర్మాణ సదస్సులో ఆయన మాట్లాడారు. బాల్య వివాహాలు జరిపిన వారు చట్టరీత్యా శిక్షార్హులన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిపినట్టు తెలిస్తే అధికారులకు తెలియజేయాలన్నారు. అనంతరం అందరిచేత బాల్యవివాహ రహిత సమాజం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో డాక్టర్ డి.రాజేష్, పిఎల్‌విలు బి.సూర్యనారాయణమూర్తి, ఎం.భాస్కరరావు పాల్గొన్నారు.

హర్షం వ్యక్తం చేస్తున్న టిడిపి శ్రేణులు

సామర్లకోట డివిజన్ మార్పుపై హర్షం

ప్రజాశక్తి-సామర్లకోట

ఇప్పటి వరకూ కాకినాడ డివజన్‌లో ఉన్న సామర్లకోట మండలాన్ని కాకినాడ డివిజన్ నుండి తప్పించి పెద్దాపురం డివిజన్‌కు మార్పు చేయటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. గురువారం టిడిపి పట్టణ కార్యాలయంలో పార్టీ నాయకులు మాట్లాడారు. ఇప్పటివరకు సామర్లకోట పట్టణం, సామర్లకోట మండలాలు కాకినాడ డివిజన్‌లో ఉండడంతో రెవెన్యూ పరంగా ఏదైనా అవసరం ఉంటే కాకినాడ వెళ్ళాల్లి వస్తుందటంతో కొంతమేరకు ప్రజలు ఇబ్బందులు, వ్యయ ప్రయాసలకు లోనవుతున్నాన్నారు. ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప కృషితో పెద్దాపురం డివిజన్‌ను బదిలీ చేశారన్నారు.

సామర్లకోట డివిజన్ మార్పుపై అవగాహన

ప్రజాశక్తి-సామర్లకోట

అవగాహన కల్పిస్తున్న ఆర్‌డిఒ శ్రీరమణి

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు గురువారం నుంచి ఇప్పటి వరకూ కాకినాడ రెవిన్యూ డివిజన్‌లో ఉన్న సామర్లకోట మండలం పెద్దాపురం డివిజన్‌లోకి విలీనం అయ్యిందని పెద్దాపురం ఆర్‌డిఒ కె.శ్రీరమణి పేర్కొన్నారు. గురువారం సామర్లకోట రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ కొవ్వూరి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన డివిజన్ మార్పు అంశంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆర్‌డిఒ శ్రీరమణి మాట్లాడారు. ఇక నుంచి అన్ని రెవిన్యూ కార్యక్రమాలూ పెద్దాపురం డివిజన్ పరిధిలో జరిగేలా చూడాలని ఆదేశించారు. 14 కిలోమీటర్లు కాకినాడ నుండి కేవలం రెండు కిలోమీటర్లు ఉన్న పెద్దాపురం పరిధిలోకి మండలంను విలీనం చేయడం హర్షణీయం అనంతరం ఆర్‌డిఒ శ్రీరమణి నూతన సంవత్సరం కేక్‌ను కట్ చేసి అందరికి పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ టిడిపి నాయకుడు అందుగుల జార్జి చక్రవర్తి మాట్లాడుతూ పెద్దాపురం ఎంఎల్ఎ చినరాజప్ప కృషితో తహశీల్దారు చొరవతో సామర్లకోట ప్రజల కష్టాలను తీరుస్తూ ఈ నిర్ణయం తీసుకున్నారని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కె.పద్మజ, రీ సర్వే డిటి యడ్ల శ్రీనివాసు, బడుగు శ్రీకాంత్, బలుసు వాసు. గొల్తి సత్యనారాయణ, కురుకూరి సోమేశ్వరరావు, కాళ్ల రవీంద్ర, శరత్, పాల్గొన్నారు.

పారదర్శకంగా పాస్ పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-సామర్లకోట

సమీక్షలో మాట్లాడుతున్న తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో రైతులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా విఆర్‌ఒలు, గ్రామ సర్వేయర్‌లు పారదర్శకంగా చర్యలు చేపట్టాలని తహశీల్దారు కొవ్వూరి చంద్రశేఖర్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం నుంచి మండలంలో చేపట్టనున్న పాస్ పుస్తకాల పంపిణీపై గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. తొలుత శుక్రవారం అచ్చంపేట ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో అచ్చంపేట, పనసపాడు గ్రామాలకు చెందిన రైతులపాటు, ప్రతి గ్రామం నుండి కనీసం అయిదుగురు రైతులకు పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు. పాసు పుస్తకాల పంపిణీ విషయంలో రైతుల నుండి ఎటువంటి నగదు వసూలు చేయరాదని, పాత ప్లాను పుస్తకాలు తీసుకున్న తరువాత కొత్త పాస్ పుస్తకాలు రైతులకు ఇవ్వాలన్నారు. మండల పరిధిలో 9,500 మంది రైతులకు గాను సుమారు 6,500 మంది రైతులకు పాస్ పుస్తకాలు జూన్ 2025 వరకూ సిద్ధం చేసినట్టు తహశీల్దారు వివరించారు. ఈ కార్యక్రమంలో డిటి కె.పద్మజ, రీ సర్వే డిటి యడ్ల శ్రీనివాసు పాల్గొన్నారు.

లక్ష్యానికి చేరువగా ధాన్యం సేకరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ఈ ఏడాది ఖరీఫ్‌లో జిల్లాలో ఉత్పత్తి అయిన వరి ధాన్యాన్ని లక్ష్యానికి చేరువగా సేకరించినట్లు జాయింట్ కలెక్టర్ వై.మేఘాస్వరూప్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల వరి దిగుబడి అంచనా వేశామని, ఈ ఏడాది జనవరి ఒకటి నాటికి 3,67,852 మెట్రిక్ టన్నుల వరిని పిపిసిల ద్వారా సేకరించామని తెలిపారు. ఇప్పటి వరకూ 47,426 మంది రైతులు ధాన్యం విక్రయాలకు ముందుకు వచ్చారని తెలిపారు. సేకరించిన వరి ధాన్యం విలువ రూ.871.44 కోట్లకు చేరిందని తెలిపారు. మొత్తం 70,476 ఎఫ్‌టిఒలను రూపొందించగా, అందులో 67,315 ఎఫ్‌టిఒల ద్వారా రూ.822.08 కోట్లను రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేశామని తెలిపారు. రూ.49.36 కోట్ల మేర చెల్లింపులు మిగిలివుండగా, 3.161 ఎఫ్‌టిఒలు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. మిగిలిన చెల్లింపులు కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. మండలాల వారీగా నిడదవోలు మండలంలో అత్యధికంగా 40,930 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు తెలిపారు. గోకవరం, బిక్కవోలు, ఉండ్రాజవరం, కొవ్వూరు, కోరుకొండ, తాళ్లపూడి, సీతానగరం, గోపాలపురం మండలాల్లో కూడా గణనీయమైన స్థాయిలో ధాన్యాన్ని సేకరించినట్లు తెలిపారు. రాజమహేంద్రవరం రూరల్ మండలంలో 1.570 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేకరణ, చెల్లింపుల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మిగిలిన ధాన్యాన్ని సేకరించడంతోపాటు, పెండింగ్‌లో ఉన్న చెల్లింపులను త్వరలోనే పూర్తి చేస్తామని చెప్పారు. అందుకు అవసరమైన యంత్రాంగాన్ని పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

నిత్యాన్నదానానికి దాతల విరాళాలు

ప్రజాశక్తి - మామిడికుదురు

దాతకకు చిత్రపటం అందిస్తున్న సహాయ కమిషనర్

విశాఖపట్నంకు చెందిన సుంకరాణం శ్రీధర్, వెంకటపతి పద్మావతి దంపతులు, వారి కుటుంబ సభ్యులు గురువారం అప్పనపల్లి శ్రీ బాలబాలజీ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దాతలు స్వామివారి అన్న ప్రసాద ట్రస్ట్‌కు రూ.10,116 అందజేశారని ఆలయ సహాయ కమిషనర్ ఎం. సత్యనారాయణ రాజు తెలిపారు. అలాగే భీమవరానికి చెందిన పోసిన నాగబాబు, లక్ష్మీ శైలజ దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ.10,116, తణుకుకు చెందిన దొమ్మేటి గంగాభవాని, వారి కుటంబ సభ్యులు రూ.10,000 విరాళాలు సమర్పించారని ఆలయ సహాయ కమిషనర్ తెలిపారు వీరికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. దాత దంపతులకు ఆలయ సహాయ కమిషనర్ స్వామి వారి చిత్రపటాలు అందజేశారు.

స్వామి వారి ఆదాయం రూ.2.17 లక్షలు

బాల బాలాజీ ఆలయానికి గురువారం వివిధ విభాగాల ద్వారా రూ.2,17,676 ఆదాయం రాగా ఇందులో నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.90,910, శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.20,116 ఆదాయం వచ్చిందని ఆలయ సహాయ కమిషనర్ తెలిపారు. 4,500 మంది యాత్రికులు స్వామి వారిని దర్శించుకోగా, రెండు వేల మంది అన్న ప్రసాదం స్వీకరించారన్నారు.

సోర్ ప్రామాణిక పత్రం అందుకున్న ఎంపీ హరీష్

ప్రజాశక్తి - అమలాపురం

స్కిల్లింగ్ ఫర్ ఎఐ రెడీనెస్(సోర్) లెర్నింగ్ మాడ్యూల్స్ ప్రామాణిక పత్రాన్ని రాష్ట్ర పతి ద్రౌపదిముర్ము చేతుల మీదుగా అమలాపురం ఎంపీ జి.హరీష్‌మాథూర్ బాలయోగి అందుకున్నారు. గురువారం రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ రాబోయే దశాబ్దంలో కృత్రిమ మేధస్సు(ఎఐ) దేవ జిడిపి, ఉపాధి అవకాశాలు మొత్తం ఉత్పాదకతలో కీలక పాత్ర పోషించనుందని తెలిపారు. విద్యార్థులు సావంకేతికత, జ్ఞానం, నైపుణ్యాలను సమాజా సేవకు వినియోగిస్తూ, సవాళ్లకు పరిష్కారాలను కనుగొని ఇతరులను ఆసధికారత కలిగించేలా ఉపయోగపడుతుందన్నారు. ఈ నూతన సంవత్సరం తొలి రోజున ఈ కార్యక్రమంలో పాల్గొనడమే కాకుండా రాష్ట్ర పతి చేతుల మీదుగా పత్రాన్ని అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రమాణిక పత్రం అందుకున్న సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

రాష్ట్ర పతితో ఎంపీ హరీష్‌మాథూర్ తదితరులు

యానాం వార్తలు

ఎస్‌పి వరదరాజన్‌ను సత్కరిస్తున్న ఎఎస్‌ఐలు

14 మందికి ఎఎస్‌ఐలుగా ప్రమోషన్

ప్రజాశక్తి - యానాం

యానాం పోలీసు శాఖలో హెడ్ కానిస్టేబుళ్లగా విధులు నిర్వహిస్తున్న 14 మందికి ఎఎస్‌ఐలుగా ప్రమోషన్ కల్పిస్తూ పుదుచ్చేరి హెడ్ క్వార్టర్ సూపరింటెండెంట్ మోహన్‌కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేవారు. ఉద్యోగోన్నతి పొందిన వారిలో పబ్బినీడి ఏసుబాబు, సలాది శ్రీనివాస్, ఉరదాల వీరవెంకన్న, కమిడి సుభాకర్, కె.లక్ష్మీనారాయణ, అరదాడి వీరాబు, మహేశ్వరి, కెవివిఎస్.కళావతి, గీసాలవెంకటదుర్గ, కార్చెర్ల కనకలత, పబ్బినీడి ఏసురాజు, చింతా శేషారావు, తిరుకోటి పావనమూర్తి, చిట్టూరి విష్ణు ఉన్నారు. ఈ సందర్భంగా వారు ఎస్‌పి వరదరాజన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించారు. ఎస్‌పి వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

తాపీ మేస్త్రీలకు పనిముట్లు అందిస్తున్న తోట రాజు

తాపీ మేస్త్రీలకు పనిముట్ల అందజేత

ప్రజాశక్తి - యానాం

యానాంలోని తాపీ మేస్త్రీలకు ప్రముఖ వ్యాపారవేత్త, రాజకీయ నాయకుడు తోట రాజు నూతన సంవత్సరం సందర్భంగా తాపీలు, బద్దలు, టేపులు ఇతర సామగ్రిని అందించారు. శ్రీ షిరిడీ సాయి మేషన్ వర్కర్స్ యూనియన్ సభ్యులకు వీటిని అందించారు. హెల్పర్లకు హాట్ బాక్కులు అందించారు. స్థానిక నల్లచెరువు వద్ద గల ఆలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తాపీమేస్త్రీలను సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



మల్లాడిని గజమాలతో సత్కరిస్తున్న అబిమానులు

మల్లాడి ఇంటి వద్ద న్యూ ఇయర్ వేడుకలు

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఇంటి వద్ద అభిమానులు నూతన సంవత్సర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు, ఆయన అభిమానులు తరలి వచ్చి మల్లాడికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, వ్యాపారులు మల్లాడిని శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేకులను ఆయనతో కట్ చేయించారు. అనంతరం అభిమానులు ఆయనిన భారీ గజమాలతో సత్కరించారు.

ఎంఎల్ఎకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఫైర్ సిబ్బంది

ఎంఎల్ఎ గొల్లపల్లికి ప్రజల శుభాకాంక్షలు

ప్రజాశక్తి - యానాం

నూతన సంవత్సరం సందర్భంగా యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్‌కు అధికారులు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గురువారం శుభాకాంక్షలు తెలిపారు. యానాంలోని పలు గ్రామాల నుంచి ప్రజలు గోపాల్ నగర్‌లోని ఎంఎల్ఎ స్వగృహానికి చేరుఉన్నారు. ఆయనకు బొకేలు అందించారు. పూలమాలలు వేసి శాలువాలు కప్పి సత్కరించారు. పోలీసు సిబ్బంది, అధికారులు, నాయకులు ఆయనకు న్యూ ఇయర్ గ్రీటింగ్స్ తెలిపారు.

భారీ వాహనాలతో రోడ్లు ఛిద్రం

ప్రజాశక్తి- రౌతులపూడి

ఎస్.పైడిపాలలో భారీ వాహనాలను అడ్డుకుంటున్న గ్రామస్తులు(ఫైల్)

ఒక వైపు రోడ్లపై గుంతలను ప్రభుత్వం పూడుస్తుంటే మరోవైపు క్వారీ, క్రసర్ లారీలు వాటిని ఛిద్రం చేస్తున్నాయి వీటి దాటికి దుమ్ముధూళితోపాటు భారీ గోతులు ఏర్పడి రహదారి అధ్వానంగా తయారవుతుంది కత్తిపూడి- రౌతులపూడి రోడ్డుపై ప్రయాణించాలంటేనే ప్రజలు బెంబేలెత్తుతున్నారు. నల్ల రాతి మెటల్‌లోడు లారీలు, బండరాళ్ల, లేటరైట్ లోడు లారీలు ఈ రహదారి గుండానే ప్రయాణిస్తుంటాయి. పరిమితికి మించి బరువుతో వేగంగా దూసుకెళున్నాయి. దీంతో రహదారులు పూర్తిగా పాడవుతున్నాయి. ఈ రోడ్డుపై ప్రయాణించేవారు ఇంటికి చేరుతారో లేరో అనే భయంలో ప్రజలు ఉన్నారు. మండలంలో ఎస్.పైడిపాల , గుమ్మరేగుల, తిరుపతమ్మ పేట, ఉప్పంపాలెం గ్రామాల్లో క్వారీలను నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా అనకాపల్లి జిల్లా బామిడికలోద్దులో లేట్ రైట్ వాహనాలు రౌతులపూడి మీదుగానే వెళ్తుంటాయి. రౌతుల పూడి నుంచి కత్తిపూడి జాతీయ రహదారికి సుమారు 20 కిలోమీటర్ల మేర పగలు రాత్రి తేడా లేకుండా భారీ వాహనాలు ఈ గ్రామాల మీదగా ప్రయాణం సాగిస్తున్నాయి గ్రామీణ ప్రాంతాల్లో 15 నుంచి 20 టన్నుల బరువు గల వాహనాల రవాణాకు మాత్రమే రహదారులను నిర్మిస్తున్నారు. అయితే ఈ రోడ్లపై 50 నుంచి 60 టన్నుల సామర్థ్యంతో గల భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. అసలే ఇరుకు రోడ్లు ఆపై భారీ వాహనాలు వేగంగా ప్రయాణంతో వస్తున్న దుమ్ము ధూళితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. క్వారీ లారీల వల్ల తరచూ ప్రమాదాలను చోటు చేసుకుంటున్నాయి. ఎవరినైనా క్వారీ లారీ ఢీకొంటే వెంటనే యజమానులు సెటిల్‌మెంట్ చేసుకుని కేసులు లేకుండా చేస్తున్నారు. దీంతో ఇవి బయటకు రావట్లేదు. భారీ వాహనాల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఇటీవల ఎస్.పైడిపాల గ్రామస్తులు రాస్తారోకో సైతం చేశారు. క్వారీ, భారీ లోడు లారీల కోసం ప్రతేయక రహదారి ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని, రోడ్లకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

రమణారావును గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

రమణారావు ఇంట న్యూఇయర్ వేడుకలు

ప్రజాశక్తి - అమలాపురం

వైసిపి సీనియర్ నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ అధినేత కుంచే రమణారావు ఇంటి వద్ద న్యూ ఇయర్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. పలువురు ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు, ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో రమణారావు ఇంటికి చేరుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చాలు అందించారు. ఆయన అభిమానులు గజమాలతో ఆయన్ని సత్కరించారు. నూతన సంవత్సరంలో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. వైసిపి జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డిని రమణారావు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. న్యూఇయర్ కేకును కట్ చేశారు.

మహారాజశ్రీ కాకినాడ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.686/2025

Between:

ఫెడరల్ బ్యాంక్, కాకినాడ ...వాది

మరియు

కోతల ఉమామహేశ్వరి ...ప్రతివాది

TO,

కోతల ఉమామహేశ్వరి,

W/o.రాంబాబు, వయస్సు 51 సం॥లు, డో.నెం.3-11-83/17, రైతుబజారు వీధి, R.T.C. కాంప్లెక్స్ దగ్గర, రేచర్లపేట, కాకినాడ, కాకినాడ జిల్లా.

ప్రకటన

పై నెంబరు కేసులో మీ హాజరు నిమిత్తం చివరి సారిగా **ది.09-01-2026 సం॥ తేదీ** నాటికి వాయిదా ఉన్నది. సదరు వాయిదా రోజున పైన తెలిపిన కోర్టులో **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గాని, మీ తరుపున ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ ఆక్షేపణలు ఏమైన ఉన్న యెడల కోర్టువారికి తెలియజేయవలెను. లేని యెడల సదరు తీర్పు మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

మర్ల నరసింహారావు,
వాది తరుపున న్యాయవాది
డో.నెం. 1-9-7, శ్రీరామ్ నగర్,
కాకినాడ - 533003. సెల్: 9848277373